| యోహాను సువార్త 13వ అధ్యాయము | | John Chapter 13 |
|---|---|---|
| తాను ఈ లోకమునుండి తండ్రియొద్దకు వెళ్లవలసిన ఘడియ వచ్చెనని యేసు పస్కాపండుగకు ముందే ఎరిగిన వాడై, లోకములోనున్న తనవారిని ప్రేమించి, వారిని అంతమువరకు ప్రేమించెను. | 1 | Now before the **feast** of the passover, when Jesus knew that his hour was come that he should depart out of this world unto the Father, having loved his own which were in the world, he loved them unto the **end.** Matt 26:2, Mark 14:1, Luke 22:1 |
| వారు భోజనము చేయుచుండగా ఆయనను అప్పగింప వలెనని సీమోను కుమారుడగు ఇస్కరియోతు యూదా హృదయములో అపవాది ఇంతకుముందు ఆలోచన పుట్టించియుండెను గనుక | 2 | And supper being ended, the devil having now put into the heart of Judas Iscariot, Simon's son, to **betray** him; Matt 10:4, Matt 26:16, Mark 14:10, Luke 22:4 |
| తండ్రి తన చేతికి సమస్తము అప్పగించెననియు, తాను దేవుని యొద్దనుండి బయలుదేరి వచ్చెననియు, దేవునియొద్దకు వెళ్లవలసి యున్నదనియు యేసు ఎరిగి, | 3 | Jesus knowing that the Father had given all things into his hands, and that he was come from God, and went to God; |
| భోజనపంక్తిలోనుండి లేచి తన పై వస్త్రము అవతల పెట్టివేసి, యొక తువాలు తీసికొని నడుమునకు కట్టుకొనెను. | 4 | He riseth from supper, and laid aside his garments; and took a towel, and girded himself. |
| అంతట పళ్లెములో నీళ్లు పోసి శిష్యుల పాదములు కడుగుటకును, తాను కట్టుకొని యున్న తువాలుతో తుడుచుటకును మొదలుపెట్టెను. | 5 | After that he poureth water into a bason, and began to **wash** the disciples' feet, and to wipe them with the towel wherewith he was girded. Gen 18:4, Gen 24:32, Gen 43:24, Luke 7:38 |
| ఇట్లు చేయుచు ఆయన సీమోను పేతురునొద్దకు వచ్చినప్పుడు, అతడు –"ప్రభువా, నీవు నా పాదములు కడుగుదువా?" అని ఆయనతో అనెను | 6 | Then cometh he to Simon Peter: and Peter saith unto him, Lord, dost thou wash my feet? |
| అందుకు యేసు – "నేను చేయుచున్నది ఇప్పుడు నీకు తెలియదు గాని ఇక మీదట తెలిసికొందువు" అని అతనితో చెప్పగా, | 7 | Jesus answered and said unto him, ***What I do thou knowest not now; but thou shalt know hereafter.*** |
| పేతురు – "నీవెన్నడును నా పాదములు కడుగరాదు" అని ఆయనతో అనెను. అందుకు యేసు – "నేను నిన్ను కడుగనియెడల నాతో నీకు పాలు లేదు" అనెను. | 8 | Peter saith unto him, Thou shalt never wash my feet. Jesus answered him, ***If I wash thee not, thou hast no part with me.*** |
| సీమోను పేతురు – "ప్రభువా, నా పాదములు మాత్రమేకాక నా చేతులు నా తలకూడ కడుగుము" అని ఆయనతో చెప్పెను. | 9 | Simon Peter saith unto him, Lord, not my feet only, but also my hands and my head. |
| యేసు అతని చూచి– "స్నానము చేసినవాడు పాదములు తప్ప మరేమియు కడుగుకొన నక్కరలేదు, అతడు కేవలము పవిత్రుడయ్యెను. మీరును పవిత్రులు కాని మీలో అందరు పవిత్రులు కారు" అనెను. | 10 | Jesus saith to him, ***He that is washed needeth not save to wash his feet, but is clean every whit: and ye are clean, but not all.*** |
| తన్ను అప్పగించువానిని ఎరిగెను గనుక – "మీలో అందరు పవిత్రులు కారు" అని ఆయన చెప్పెను. | 11 | For he knew who should betray him; therefore said he, ***Ye are not all clean.*** |
| వారి పాదములు కడిగి తన పై వస్త్రము వేసికొనిన తరువాత, ఆయన మరల కూర్చుండి – "నేను మీకు చేసిన పని మీకు తెలిసినదా? | 12 | So after he had washed their feet, and had taken his garments, and was set down again, he said unto them, ***Know ye what I have done to you?*** |
| బోధకుడనియు ప్రభువనియు మీరు నన్ను పిలుచుచున్నారు నేను బోధకుడను ప్రభువును గనుక మీరు నన్నిట్లు పిలుచుట న్యాయమే. | 13 | ***Ye call me Master and Lord: and ye say well; for so I am.*** |
| కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరును ఒకరి పాదములు మరియొకడు కడుగవలసినదే. | 14 | ***If I then, your Lord and Master, have washed your feet; ye also ought to wash one another's feet.*** **Matt 20:28, Luke 22:27** |
| నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరి చూపుటకు ఈలాగు చేసితిని. | 15 | ***For I have given you an example, that ye should do as I have done to you.*** |
| దాసుడు తన యజమాని కంటె గొప్పవాడు కాడు, పంపబడినవాడు తనను పంపిన వాని కన్న గొప్పవాడు కాడని మీతో నిశ్చయముగ చెప్పుచున్నాను. | 16 | ***Verily, verily, I say unto you, The servant is not greater than his lord; neither he that is sent greater than he that sent him.*** **Matt 10:24, Luke 6:40, John 15:20** |

| | | |
|---|---|---|
| ఈ సంగతులను మీరు యెరుగుదురు గనుక వీటిని చేసిన యెడల మీరు ధన్యులగుదురు". "మిమ్మునందరిని గూర్చి | 17 | ***If ye know these things, happy are ye if ye do them.*** |
| నేను చెప్పలేదు నేను ఏర్పరచుకొన్నవారిని యెరుగుదును గాని" - (కీర్తనలు *41:9*లో వ్రాయబడిన) "నేను నమ్ముకొనిన నా విహితుడు నా యింట భోజనము చేసిన వాడు నన్ను తన్నుటకై తన మడిమనెత్తెను" "అను లేఖనము నెరవేరుటకై ఈలాగు జరుగును. | 18 | ***I speak not of you all: I know whom I have chosen: but that the scripture may be fulfilled, He that eateth bread with me hath lifted up his heel against me.*** **Psalms 41:9, Psalms 55:12-13, Micah 7:6, Matt 10:36** |
| జరిగినప్పుడు నేనే ఆయననని మీరు నమ్మునట్లు అవి జరుగక మునుపే నేను మీతో చెప్పుచున్నాను. | 19 | ***Now I tell you before it come, that, when it is come to pass, ye may believe that I am he.*** |
| నేనెవని పంపుదునో వాని చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొనువాడగును నన్ను చేర్చుకొనువాడు నన్ను పంపినవానినిచేర్చుకొనువాడగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అని వారితో అనెను. | 20 | ***Verily, verily, I say unto you, He that receiveth whomsoever I send receiveth me; and he that receiveth me receiveth him that sent me.*** |
| యేసు ఈ మాటలు పలికిన తరువాత ఆత్మలో కలవరపడి - "మీలో ఒకడు నన్ను అప్పగించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అని రూఢిగా చెప్పెను. | 21 | When Jesus had thus said, he was troubled in spirit, and testified, and said, ***Verily, verily, I say unto you, that one of you shall betray me.*** |
| ఆయన ఎవరిని గూర్చి యీలాగు చెప్పెనో అని శిష్యులు సందేహపడుచు ఒకరితట్టు ఒకరు చూచుకొనుచుండగా, | 22 | Then the disciples looked one on another, doubting of whom he spake. |
| ఆయన శిష్యులలో యేసు ప్రేమించిన యొకడు యేసు రొమ్మున ఆనుకొనుచుండెను. | 23 | Now there was leaning on Jesus' bosom one of his disciples, whom Jesus loved. |
| గనుక ఎవరిని గూర్చి ఆయన చెప్పెనో అది తమకు చెప్పుమని సీమోను పేతురు అతనికి సైగచేసెను. | 24 | Simon Peter therefore beckoned to him, that he should ask who it should be of whom he spake. |
| అతడు యేసు రొమ్మున ఆనుకొనుచు - "ప్రభువా, వాడెవడు"? అని ఆయనను అడిగెను. | 25 | He then lying on Jesus' breast saith unto him, Lord, who is it? |
| అందుకు యేసు - "నేనొక ముక్క ముంచి ఎవని కిచ్చెదనో వాడే" అని చెప్పి, ఒక ముక్క ముంచి సీమోను కుమారుడగు ఇస్కరియోతు యూదాకిచ్చెను | 26 | Jesus answered, ***He it is, to whom I shall give a sop, when I have dipped it***. And when he had dipped the sop, he gave it to Judas Iscariot, the son of Simon. |
| వాడు ఆ ముక్క పుచ్చుకొనగానే సాతాను వానిలో ప్రవేశించెను. యేసు- "నీవు చేయుచున్నది త్వరగా చేయుము" అని వానితో చెప్పగా, | 27 | And after the sop Satan entered into him. Then said Jesus unto him, ***That thou doest, do quickly.*** |
| ఆయన ఎందునిమిత్తము అతనితో అలాగు చెప్పెనో అది భోజనమునకు కూర్చుండిన వారిలో ఎవనికిని తెలియలేదు. | 28 | Now no man at the table knew for what intent he spake this unto him. |
| డబ్బు సంచి యూదా యొద్ద ఉండెను గనుక పండుగకు తమకు కావలసిన వాటిని కొనుమని యైనను, బీదలకేమైన ఇమ్మనియైనను యేసు వానితో చెప్పినట్లు కొందరనుకొనిరి. | 29 | For some of them thought, because Judas had the bag, that Jesus had said unto him, Buy those things that we have need of against the feast; or, that he should give something to the poor. |
| వాడు ఆ ముక్క పుచ్చుకొని వెంటనే బయటికి వెళ్ళెను అప్పుడు రాత్రి వేళ. | 30 | He then having received the sop went immediately out: and it was night. |
| వాడు వెళ్లిన తరువాత యేసు వారితో "ఇప్పుడు మనుష్యకుమారుడు మహిమ పరచబడియున్నాడు దేవుడును ఆయనయందు మహిమపరచబడి యున్నాడు. | 31 | Therefore, when he was gone out, Jesus said, ***Now is the Son of man glorified, and God is glorified in him.*** |
| దేవుడు ఆయనయందు మహిమపరచబడినయెడల, దేవుడు తన యందు ఆయనను మహిమపరచును వెంటనే ఆయనను మహిమపరచును. | 32 | ***If God be glorified in him, God shall also glorify him in himself, and shall straightway glorify him.*** |
| పిల్లలారా, ఇంక కొంతకాలము మీతో కూడ ఉందును మీరు నన్ను వెదకుదురు, నేనెక్కడికి వెళ్లుదునో అక్కడికి మీరు రాలేరని నేను | 33 | ***Little children, yet a little while I am with you. Ye shall seek me: and as I said unto the Jews, Whither I go, ye cannot come; so now I say to you.*** |

| | | |
|---|---|---|
| యూదులతో చెప్పిన ప్రకారము ఇప్పుడు మీతోను చెప్పుచున్నాను. | | |
| మీరు ఒకరి నొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరి నొకరు ప్రేమింపవలెను. | 34 | ***A new commandment I give unto you, That ye love one another; as I have loved you, that ye also love one another.*** **Rev 1:5** |
| మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురు" అనెను. | 35 | ***By this shall all men know that ye are my disciples, if ye have love one to another.*** |
| సీమోను పేతురు - "ప్రభువా, నీవెక్కడికి వెళ్లుచున్నావు" అని ఆయనను అడుగగా, యేసు - "నేను వెళ్లుచున్నచోటికి నీవిప్పుడు నావెంట రాలేవుగాని, తరువాత వచ్చెదవు" అని అతనితో చెప్పెను. | 36 | Simon Peter said unto him, Lord, whither goest thou? Jesus answered him, ***Whither I go, thou canst not follow me now; but thou shalt follow me afterwards.*** |
| అందుకు పేతురు - "ప్రభువా, నేనెందుకు ఇప్పుడు నీ వెంట రాలేను? నీ కొరకు నా ప్రాణము పెట్టుదును" అని ఆయనతో చెప్పగా, | 37 | Peter said unto him, Lord, why cannot I follow thee now? I will lay down my life for thy sake. |
| యేసు - "నా కొరకు నీ ప్రాణము పెట్టుదువా? ఆయనను ఎరుగనని నీవు ముమ్మారు చెప్పక ముందు కోడికూయదు అని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అనెను. | 38 | Jesus answered him, ***Wilt thou lay down thy life for my sake? Verily, verily, I say unto thee, The cock shall not crow, till thou hast denied me thrice.*** **Matt 26:34, Luke 22:34** |